

మున్నేరు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, సీపి (వార్త మెయిన్‌లో)




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 26 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


# తుమ్మల భారీ ర్యాలీ



## తొలిసారిగా కాంగ్రెస్ ఆఫీస్‌కు... ఘనస్వాగతం పలికిన అనుచరులు

**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్‌లో చేరిన తర్వాత తొలి సారిగా ఖమ్మం వచ్చిన ఆయనకు కార్యకర్తలు, అనుచరులు ఘనస్వాగతం పలికారు. శ్రీసిటీ నుండి కాంగ్రెస్ జిల్లా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తొలిసారిగా కాంగ్రెస్ ఆఫీస్‌లోకి తుమ్మల అడుగు పెట్టారు. సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌తో కలిసి తుమ్మల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొడవునా కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సభలో పాల్గొన్నారు. జిల్లాలో పార్టీ గెలుపుకోసం పని చేస్తానని పేర్కొన్నారు. తుమ్మల రాక సందర్భంగా కాంగ్రెస్ కొత్త జోష్ నెలకొంది.



# దరఖాస్తుదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ విపి గౌతమ్

వివరాలు మెయిన్‌లో..



# వంద రోజుల్లో... అమలు చేస్తాం..

**6 గ్యారంటీ కార్డులను జాగ్రత్తగా ఉంచుకోవాలి**

**రాష్ట్రంలో 70 సీట్లు వస్తాయి...**

**సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క**

**నిబద్ధతతో, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా**

**మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**గ్రూప్-1 పరీక్ష రద్దు ప్రభుత్వానికి చెంపపెట్టు**

**మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం బ్యూరో) :** అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీ కార్డులను అమలు చేస్తామని సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అన్ని డిక్లరేషన్లను అమలు చేస్తామన్నారు. తుక్కుగూడ సభలో సోనియాగాంధీ హామీ ఇచ్చినట్లుగా అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ కార్డులను అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ నేతలు ఆగమాగమై కాంగ్రెస్‌పై బురద జల్లుతున్నారని విమర్శించారు. ప్రజల ఆలోచనలకు అ నుగుణంగా పని చేస్తున్న కాంగ్రెస్ ఒక వైపు ఉంటే, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్న బిఆర్ఎస్ మరో వైపు ఉందన్నారు. ప్రజలు ఇప్పటికే ఆలోచన చేశారని, రాబోయే కాలంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం 2లో..





# టిఎస్‌పిఎస్‌సి బోర్డును వెంటనే రద్దు చేయాలి

**– ప్రభుత్వమే దొంగలను దాచిపెడుతోంది**

**– బి.ఎస్.పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు**




**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం న్యూస్):** గ్రూప్–1 పరీక్షా పత్రాలను సంతలో కూరగాయల మాదిరిగా అమ్ముకుంటున్న టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేందర్ సాహు అన్నారు. బీఎస్పీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ని ముట్టడించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ... విద్యార్థుల ఆత్మ బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొలువుల కోసం సంవత్సరాలుగా వివిధ ట్రైనింగ్ సెంటర్లలో ప్రిపేర్ అవుతున్న లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను నాశనం చేసే విధంగా గ్రూప్–1 పరీక్షా పత్రాలతో పాటు, అనేక ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షా పత్రాలను బోర్డు సభ్యులే దొంగల్లాగా అమ్ముకున్నారని ఆరోపించారు. గ్రూప్–1 పరీక్ష పత్రాల లీకేజ్ వ్యవహారంలో బాధ్యత గలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడా నోరువిప్పి మాట్లాడిన దాఖలాలు లేవని అందుకే ఆయన పాత్ర ఉండే ఉంటదని ఆరోపించారు. ఇప్పటివరకు బోర్డు చైర్మన్ జనార్దన్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదో చెప్పాలన్నారు. గ్రూప్–1 ప్రిలిమ్స్ టాప్ ర్యాంకర్ పేరు ముఖ్యమంత్రి చెప్పగలరా అని నిలదీశారు. టీఎస్పీఎస్సీ బోర్డు ద్వారా ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షలు అన్నీ కూడా ప్రశ్నా పత్రాలు అమ్ముకున్నవేనని జరిగిన పరిణామాలను బట్టి అర్థమవుతుందన్నారు. సిబిఐ స్వయంగా స్వీకరించి ఎంక్వయిరీ చేసి, అసలు దోషులెవరో ప్రజా శ్రేయస్సు కొరకు తేల్చాలన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి బోర్డుని పూర్తిగా ప్రక్షాళన చేసి నూతన బోర్డు నియమించిన తర్వాతనే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఇంకా తమకు న్యాయం జరుగుతుందని వేచి చూస్తున్నారని కానీ ప్రభుత్వం మాత్రం దొంగలను దాచిపెట్టే దగ్గరే ఉందని దుయ్యబట్టారు. టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయకపోతే నిరుద్యోగుల పక్షాన న్యాయం జరిగేంత వరకు పోరాడతామని, ఈ విషయంపై బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ లను విచారిస్తేనే అసలు దొంగలు బయటపడతారని విమర్శించారు. ఎంతో డబ్బు, సమయం కేటాయించి తమ భవిష్యత్ కోసం పరీక్షలు రాసిన గ్రూప్–1 అభ్యర్థులకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ షేక్ సుభాని, మహిళా కన్వీనర్ బానోతు రజిని, జిల్లా కార్యదర్శులు పల్లెపోగు విజయ్, బానోతు రాంబాబు నాయక్, బి ఉపేందర్, ఉదయ్, పృథ్వి, నామ విజయ్, నవీన్, వెంకట నారాయణ, అనిత, అర్జునరావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో దయాకర్ రెడ్డి పర్యటన

**– వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**

**– విరాళాలు అందజేత**



**కూసుమంచి, సెప్టెంబర్ 25(మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కూసుమంచి మండలంలో సోమ వారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. మండపానికి రూ. 5వేల చొప్పున ప్రతీ మండపానికి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు దయాకర్ రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఖమ్మం రూరల్ మండలంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి పర్యటించారు. వినాయక మండపాలను సందర్శించి విరాళాలను అందజేశారు.

# నేలకొండపల్లిలో ప్రసాద రెడ్డి పర్యటన

**– వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**

**– విరాళాలు అందజేత**



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25(మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి నేలకొండపల్లి మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. మండపానికి రూ.5వేల చొప్పున ప్రతీ మండపానికి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పొంగులేటి ప్రసాద రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి తరం చేతిలో భద్రంగా కథా సాహిత్యం

**ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన వక్తలు**

**అక్షరాల తోవ ఆధ్వర్యంలో కీర్తి పురస్కార గ్రహీత రాచమళ్ళ ఉపేందర్ అభినందన సభ**

**పాల్గొన్న సాహితీవేత్తలు, కవులు ,రచయితలు**



**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం న్యూస్):** అక్షరాల తోవ ఆధ్వర్యంలో స్థానిక సర్వజ్ఞ పాఠశాలలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అందించిన కీర్తి పురస్కార గ్రహీత రాచమళ్ళ ఉపేందర్ అభినందన సభ జరిగింది. అక్షరాల తోవ బాధ్యుడు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వురిమళ్ళ ఫౌండేషన్ అధ్యక్షురాలు వురిమళ్ళ.సునంద మాట్లాడుతూ తెలుగు కథా సాహిత్య రంగంలో తనదైన శైలిలో మనస్సుకు హత్తుకునే విధంగా కథలు రచించి ప్రసిద్ధ కథకుడుగా ప్రకాశిస్తున్న ఉపేందర్ ఖమ్మం సాహిత్య రంగ కీర్తిని తెలుగు రాష్ట్రాలకు వ్యాపింపజేయటం సంతోషం కలిగిస్తోందన్నారు.. ప్రముఖ బాల సాహితీవేత్త సయ్యద్ షఫీ రాచమళ్ళ ఉపేందర్ కథలను సమీక్ష చేస్తూ తన చుట్టూ ఉన్న సమాజ పోకడలను తన కథల ద్వారా హృద్యంగా చిత్రిస్తూ తనదైన ముద్ర బలంగా వేసిన కథకుడని అన్నారు..ఆయన రచించిన బావి, కొత్త బంధం కథలు హృదయాలను మెలిపెడతాయని అన్నారు. తెలుగు సాహిత్యం భిన్నమైన పుంతలు తొక్కుతోందని ముఖ్యంగా కథా సాహిత్యం ఇంత సాంకేతిక విప్లవ కాలంలో కూడా పిల్లలు కథా సాహిత్యం వైపు ఆకర్షితులవటం చాలా ఆనందం కలిగిస్తోందని ప్రముఖ సాహిత్య విశ్లేషకురాలు కన్నోజు ఫణిమాధవి అన్నారు..సర్వజ్ఞ పాఠశాల విద్యార్థినులు మన్విత,అర్షియా ఖాన్ లు తాము చదివిన కథలపై చేసిన సాధికారిక విశ్లేషణ ఆశ్చర్యానందాలు కలిగించింది..ముఖ్యంగా వారి ప్రసంగించిన తీరు, వారి భాష రేపటి సాహిత్య గమనాన్ని ముందుకు తీసుకువెళతారనే భరోసా కలిగించారు. ప్రముఖ విద్యావేత్త కొల్లు.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చాసో,రావి శాస్త్రి,చలం వంటి ప్రముఖ కథకుల రచనలను చదివిన మనకు ఆ స్థాయిలో ఉపేందర్ రచనా సంవిధానం ఉండటం గొప్ప అనుభూతి కలిగిస్తోందని అన్నారు.. అక్షరాల తోవ నిర్వాహకుడు దాసరోజు శ్రీనివాస్ తమ సంస్థ చేస్తున్న సాహిత్య సేవ వివరించారు.. అనంతరం కీర్తి పురస్కార గ్రహీత రాచమళ్ళ ఉపేందర్ ను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కవులు,రచయితలు,సాహితీవేత్తలు,విద్యార్థులు పాల్గొన్నారు..

# కారణజన్ముడు బాలు

**ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో**

**బాలుతృతీయ వర్ధంతి వేడుకలు**

**నివాళులు అర్పించిన కళాశాల విద్యార్థులు**




**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** నేటితో ప్రముఖ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం దివికేగి మూడోవ సంవత్సరం అవుతున్న సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు గానగంధర్వుడిని జ్ఞాపకం చేసుకున్నారు. కోట్లాది మందికి ఆత్మానందాన్ని పంచిన అమరగాయకుడు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ మొదలు అనేక భాషా నటులకు, హీరోలకు వేల పాటలు పాడారు. ఆయన గళం నుంచి జాలువారే.. ప్రతిస్వరం ఆ దివిలో విరిసే పారిజాతమే. భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పాడిన వేలాది పాటలతో మనందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, క్లాస్ సాంగ్ అయినా, మాస్ బీట్ అయినా, మెలోడీ సాంగ్ అయినా తన గాత్రంతో ఆ పాటకు ప్రాణం పోసే ఆ సరస్వతీ పుత్రుడు బాలు అని ప్రముఖ రచయిత అట్లూరి వెంకటరమణ పేర్కొన్నారు. సామాన్య గాయకుడిగా వెండి తెరపై అడుగు పెట్టి.. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడిన ఘనత ఆయన సొంతమని కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని గాయకునికి నివాళులు అర్పించారు.

# వంద రోజుల్లో...

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో పదికి పది స్థానాలు గెలుచుకుంటామన్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కింది స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీలోకి తనను ఆహ్వానించారని, ఇది చాలా గర్వంగా ఉందని అన్నారు. 4 ఏళ్లుగా అభివృద్ధే లక్ష్యంగా పని చేశానని, అదే స్ఫూర్తితో అందరితో కలిసి పని చేస్తానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రూప్–1 పరీక్షను హైకోర్టు రద్దు చేస్తూ తీర్పునివ్వడం బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటి దన్నారు. టెన్త్ పరీక్ష పేపర్ లీకేజీ కావడం వల్ల 25 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం వారి కుటుంబాలను ఈ ప్రభుత్వం పరామర్శించలేదన్నారు. నిరుద్యోగ యువతకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తే కనీసం పది వేలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ యువత ధైర్యంగా ఉండాలని, రానున్న ఇందిరమ్మ రాజ్యంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావిద్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు రాందాస్ నాయక్, చోటే బాబా, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పందాలను అమలుచేయడంలో సింగరేణి యాజమాన్యం విఫలం

**– సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతన పెంపు ఒప్పందాన్ని అమలు చేయాలి**

**– వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**– ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ ముంది ధర్నా**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనంప్రతినిధి):** గత ఏడాది సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాలు చేపట్టిన 18 రోజుల సమ్మె సందర్భంగా సెంట్రల్ డిప్యూటీ లెబర్ కమిషనర్ సమక్షంలో కార్మిక సంఘాలతో చేసుకున్న ఒప్పందాలను సింగరేణి యాజమాన్యం అమలుచేయడంలో విఫలం చెందిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్రకమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమావారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ గత సమ్మె సందర్భంగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు, కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం, బోనస్ పెంపు అంశాలపై సింగరేణి యాజమాన్యం అంగీకరించి ఒప్పందంపై సంతకాలు చేశారని, ఏడాది గడిచినప్పటికీ వాటిని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ వేతన జీవో 22ను సింగరేణిలో అమలు చేస్తామని, బోనస్ 10శాతం తగ్గకుండా పెంచుతామని కుటుంబ సభ్యులకు వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారని, నర్సరీ కార్మికులకు ఈపీఎఫ్, ప్రావిడెంట్ ఫండ్, బోనస్ చెలిస్తామని, కనీస వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీని బుట్టదాఖలు చేశారని అన్నారు. వీటితోపాటు చట్టపరమైన హక్కులు, సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. హామీలని తక్షణమే అమలు చేయాలనీ లేనిపక్షంలో మరో సమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు మోటపలుకుల రమేష్, గుత్తుల సత్యనారాయణ, కిష్టాఫర్, కృష్ణయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం ఎంతో పవిత్రమైనది డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల

**పాల్వంచ, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** అన్నదానం కార్యక్రమం ఎంతో పవిత్రమైనదని ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత దానధర్మాలకు ఖర్చు పెట్టాలని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నవభారత్ లోని కెసిఆర్ నగర్ గణపతి మండపం వద్ద భూక్యా వీరన్నఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్నఅన్నారు. గణపతిని పూజిస్తే ఎలాంటి విఘ్నాలైనా తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమం లో భూక్య వీరన్న, రాంబాబు,రమేష్, వెంకటేష్,అర్జున్,లోకేష్, గణేష్,భాను, ఉదయ్, అక్షయ్,చరణ్, నరేష్, తన్వీర్, వెంకటేష్, సాయి అర్జున్, సాయి శబరి, బికాస్, రాహుల్, రామకృష్ణ, మంగా, సునీత,కెసిఆర్ నగర్ యూత్, మరియు నవభారత్ ఆనంద్ పాల్గొన్నారు.

# నూతన బంజారా సంఘం కార్యాలయం ప్రారంభం

**– బంజారాల సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి : బర్మావత్ హరినాయక్**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు అరుణ్ నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని బంజారా సంఘం కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బర్మావత్ హరినాయక్ బంజారా సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మేరమ్మ యాడి తుల్జా భవాని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలను బంజారా సోదరులకు తెలియపరిచే విధంగా కృషి చేయాలని అన్నారు. బంజారాల పండుగలైన తీజ్ పండగ సీత్లా పండుగ విశేషాలు విశిష్టత గురించి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బంజారా సోదరులకు తెలియపరిచే విధంగా కృషి చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రక్షణ చట్టాలను రక్షించుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు లావుడియా ప్రసాద్, నాయక్ బోడ శ్రీను నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు అరుణ్ నాయక్, రామచంద్రనాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బద్రు నాయక్, వెంకటేష్ నాయక్, ధారావత్ కృష్ణా నాయక్, బాలు నాయక్, చుంచుపల్లి మండల అధ్యక్షులు భూక్య రాంబాబు నాయక్, సుజాతనగర్ మండల అధ్యక్షులు ప్రసాద్ నాయక్ గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల ఆచూకీ తెలిపిన వారికి బహుమతి

**మావోయిస్టు వాల్ పోస్టర్లు అతికించిన ఎస్ఐ శ్రీనివాస్**



**మణుగూరు, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** మణుగూరు సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీను వారి సిబ్బంది మణుగూరు టౌన్ లో ఇంకా గ్రామాలలో మావోయిస్టు ఫోటోలతో కూడిన వాల్ పోస్టర్లను అతికించడం జరిగింది. ఈ వాల్ పోస్టర్ ద్వారా సంఘవిద్రోహ శక్తులను గ్రామాలలోనికి రానీయకుండా, వారికి సహకరించకుండా అలాగే వారిపై ఉన్న రివార్డులను వారి ఆచూకి తెలిపిన వారికి ప్రభుత్వం తరపున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పోస్టర్ లో ఉన్న ఫోన్ నెంబర్లకు సమాచారం అందించగలరని కోరారు.

# దివ్యాంగులకు ఓటర్ అవగాహన



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనంప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు ఓటర్ అవగాహన కార్యక్రమం ఐ.డి.ఓ.సి. మీటింగ్ హాలు నందు నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యంగుల జిల్లా నోడల్ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ, సాధారణ ఓటర్లుగా నమోదైన దివ్యాంగులు ఎవరైనా ఉంటే వారు దివ్యాంగ ఓటర్లుగా నమోదు కావాలి అని తెలుపడం జరిగింది. కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవాలి అనుకునే దివ్యాంగులు ఫామ్ -6, ఓటర్ కార్డు లో సవరణలు కొరకు ఫామ్ -8 దరఖాస్తులను నింపి సంబంధిత ఏరియా బి.ఎల్.ఓ ల ద్వారా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.వి.ఎం, వివిపాట్ ల వినియోగంపై అవగాహన కల్పించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన దివ్యాంగులు అందరూ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకొని వందశాతం ఓటు హక్కు వినియోగించుకోవాలి అని అన్నారు. రానున్న ఎన్నికలలో దివ్యాంగుల కొరకు అన్ని పోలింగ్ స్టేషన్ల లో ర్యాంపు సౌకర్యం మరియు వీల్ ఛైర్స్ ను అందుబాటులో ఉంచటం జరుగుతుందని తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి త్రినాథ్ బాబు, కొత్తగూడెం మున్సిపాలిటీ మేనేజర్ ఎల్. వి. సత్యనారాయణ, టీవిపిస్ అధ్యక్షులు గుండపునేని సతీష్, కళాబాబు, వరప్రసాద్, నరేష్, వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

**–సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనంప్రతినిధి):** అర్హులైన జర్నలిస్టులకు ఏండ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండుపై మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. సోమవారం శేషగిరిభవన్లో అయన మాట్లాడుతూ ఇండ్ల స్థలాలకు జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించడం లేదని అన్నారు. జర్నలిస్టులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ వారిపట్ల వివక్షత ప్రదర్శిస్తున్నారని అన్నారు. మంగళవారం నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. సమావేశానికి వామపక్ష, విపక్ష పార్టీలు, ప్రజా, సామాజిక, కార్మిక సంఘాలను, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను అహ్వాహించినట్లు సాబీర్ తెలిపారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో తెలుగుదేశం నాయకుల పూజలు

**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 25(మనం న్యూస్)** :చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ ఆయన రిమాండ్ ను వెంటనే రద్దుచేసి విడుదల చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం నాయకులు జమలాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమందల సామేలు మాట్లాడుతూ అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతి ఆపలేరని అక్రమ అరెస్టులతో చంద్రబాబు నాయుడు,లోకేష్ ప్రజా ప్రభంజనాన్ని ఆపలేరని అన్నారు. గూడూరు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు,దేశం, ప్రపంచం అంతా తుగ్లక్ జగన్ చేస్తున్నది కక్షతోనే అని కోడై కుస్తుందని అన్నారు.ఏ సంబంధం లేని చంద్రబాబును జైల్లో ఉంచడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు మచ్చలేని వ్యక్తి అని ఆయన తెలిపారు. డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు ఎటువంటి మచ్చలేని పున్నమి చంద్రుడిలా తిరిగి వస్తారని అన్నారు.ఒక్క చిన్న పిలుపుతో తెలుగుదేశం పార్టీ అభిమానులు ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషమని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన వ్యక్తం చేస్తున్నారని ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసు కుంటున్నారని అన్నారు. గొడ్డలితో పోటేసి నోడిని కోర్టుకి హాజరు పరచలేని వ్యవస్థ,ఓ అభివృద్ధి ప్రదాతని జైల్లో వేసి ఆనందం పొందు తుందని విమర్శించారు. పోలింగ్ రోజు కూడా ఓటెయ్యటానికి కూడా బయటకు రారని విమర్శలు ఉన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగులు హైదరాబాద్ నుండి ఆంధ్ర పోలీసుల నిర్బంధాన్ని కూడా అధిగమించి చంద్రబాబుకు సంఘీభావంగా రాజమండ్రి సెంట్రల్ జైలు వరకు రావడం ఆయన చేసిన ఐటి అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని వెంటనే ఆయన రిమాండ్ రద్దు చేయాలనడం చంద్రబాబు గొప్పతనానికి నిదర్శనం అని అన్నారు. స్పీకర్ చెప్పారంటే రాష్ట్ర శాసనసభ అంతా చెప్పినట్లేనని అన్నారు. పార్టీలకు అతీతంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వివిధ పార్టీల్లో నాయకులు ఖండిస్తున్నారని గుర్తు చేశారు. మోత్కుపల్లి నరసింహులు బాహటంగానే తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ కూడా చంద్రబాబుకు మద్దతు పలకాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు,మోసాలతో పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. తెలుగు రాష్ట్రాలతో పాటుగా భారతదేశంలోని అన్ని అన్ని రాష్ట్రాలు,ప్రపంచ దేశాలలో కూడా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారని ఆయనను వెంటనే జైలు నుండి విడుదల చేసి రిమాండ్ రద్దు చేయాలని కోరుతున్నారని తెలిపారు. ఒక విజనరీ నాయకుడిని విలువలు లేని నాయకుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఏది ఏమైనా



అంతిమంగా న్యాయమే గెలుస్తుందని ఆయన అన్నారు.రెండు రాష్ట్రాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ చేస్తున్న ప్రజా యాత్రలకు ప్రజలు నిరాజనాలు పలుకుతున్నారని అవి చూసి తట్టుకోలేకనే వైసీపీ నాయకులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారి ఆటలు ఇంకా ఎంతో కాలం సాగవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధిర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు,వాసిరెడ్డి శివకుమారి,గురిజాల సత్యనారాయణ,జవ్వాది భాస్కరరావు,వేముల వెంకటేశ్వరరావు,కొర్లపాటి శ్రీనివాసరావు,కిషోర్ రెడ్డి, శీలం నాగిరెడ్డి, వీరవాచినేని వెంకటకృష్ణారావు,(నాని) నన్నపనేని రామారావు, తోట తిరుపతిరావు, పిన్నబోయిన రాజా, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి,వరికూటి రవి, మామునూరు కృష్ణారావు, షేక్ లాలు,కుటుంబరావు, చాట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధికి యువత ఉద్యమించాలి

## ...పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వి రాకేష్

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** కేంద్రంలో మోడీ ప్రభుత్వం గత ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తానని విద్యార్థి, నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేశాయని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వి రాకేష్ అన్నారు. సోమవారం పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకటనారాయణ భవనంలో నిర్వహించిన పి వై ఎల్ పాలేరు డివిజన్ 8వ మహాసభ పి వై ఎల్ డివిజన్ ఉపాధ్యక్షులు మామిడాల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎన్ వి రాకేష్ మాట్లాడుతూరాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు సెంచరీ దాటిన అమలులో మాత్రం డక్ అవుట్ అయ్యిందని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడమే కాకుండా, విద్యార్థి, నిరుద్యోగ యువతకు విద్య ,ఉద్యోగ ఉపాధి, అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారుసిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య, కమ్మకోటి నాగేశ్వరరావు , ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికార గద్దెనెక్కినప్పటినుండి దళిత, గిరిజన, బడుగు, బలహీన ,అట్టడుగు ఆదివాసి వర్గాలపై బిజెపి ముసుగులో ఉన్న ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులు కులం, మతం, సనాతన ధర్మం పేరిట దాడులు, దౌర్జన్యాలు, హత్యలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వంలా కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల మధ్య మోడీ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారపీఠం ఎక్కాలనే వక్రబుద్ధితో కుల, మత, జాతి వైశావ్యాలు రెచ్చగొట్టడంతో ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు ప్రతిష్టలు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మలిదు నాగేశ్వరరావు, పి వై ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సి వై పుల్లయ్య,పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు రాయల రవికుమార్, తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ ప్రజల ప్రజాస్వామిక హక్కులను, ప్రశ్నించే గొంతులను, స్త్రీల మానప్రాణాలు రక్షించలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశాన్ని మతోన్మాద ఫాసిజం నుండి రక్షించుకునేందుకు యువత ప్రగతిశీల బాబాజాల వ్యాప్తి ఉద్యమాల్లో



క్రియశీలక భాగస్వాములు కావాలని కోరారు. తొలుత పి వై ఎల్ జండాను డివిజన్ ఉపాధ్యక్షులు మామిడాల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు..అనంతరం పి వై ఎల్ పాలేరు డివిజన్ అధ్యక్షులుగా గోకినపల్లి నరేష్, ప్రధన కార్యదర్శి మామిడాల వెంకటేష్ ఉపాధ్యక్షులు తోట రమేష్ సహాయ కార్యదర్శి పరికపల్లి మధు కోశాధికారి తోకల సంపత్ లా తోపాటు ఏడుగురితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలింగం, పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని, అరుణోదయ జిల్లా నాయకులు వెంకన్న, పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మోహన్ రెడ్డి నాయకులు సంపత్ బి శ్రీనివాస్ మధు శ్రీకాంత్ సతీష్ నవీన్ వినోద్ కుమార్ రవి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# నెల్లూరి వెంకటేశ్వరరావు (బాబు)ను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, సెప్టెంబర్ 25(మనం న్యూస్)** : సత్తుపల్లి పట్టణం గీతమ్స్ కళాశాల రోడ్డు రోడ్డు ఎంక్లేవ్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న నెల్లూరి వెంకటేశ్వర్లు (బాబు) ను ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా వారిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, గుండు ఉమామహేశ్వర రావు,ఎరుకురు నరసింహరావు, టౌన్ సోషల్ మీడియా అధ్యక్షుడు పర్వతనేని వేణు, మట్ట శేషు తదితులున్నారు.....

# ముత్తవరపు రాణిచిత్రపటానికి నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్



**మధిర, సెప్టెంబర్ 25(మనం న్యూస్):** మధిర మున్సిపల్ 20 వ వార్డ్ కౌన్సిలర్ ముత్తవరపు రాణి గత సంవత్సరం మరణించగా వారి ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు మరియు మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లతా జయకర్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన భరత్ స్కూల్ కరస్పాండెంట్ శీలం విద్యాలత వెంకటరెడ్డి




**మధిర, సెప్టెంబర్ 25(మనం న్యూస్):** మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యాసంస్థల విద్యార్థులు భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన స్కిట్ (లఘు నాటిక) జిల్లా స్థాయికి ఎంపికైంది. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ గౌతం ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఓటు హక్కుపై అవగాహన అనే స్కిట్ రాష్ట్రస్థాయి ఎంపిక లిస్టులో చేరింది. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భరత్ విద్యాసంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకటరెడ్డి,ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,రవీందర్ రెడ్డి,స్రవంతి తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీసు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని, గౌరవ వేతనం 2000 రూపాయలు వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 28వ తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళుతున్న సందర్భంగా సమ్మె నోటీసును తిరుమలాయపాలెం ఎంపీడీవో కి, ఎంఈఓకి అందచేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు కె పద్మ ఉప్పలమ్మ ఉపేంద్ర సిఐటియు జిల్లా నాయకులు వశపొంగు వీరన్న రేకుల నరసయ్య ఎం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జియో ఫైబర్ ఇంటర్నెట్ ను ప్రారంభించిన డాక్టర్ లక్కినేని రఘు

**కల్లూరుటౌన్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** కల్లూరు పట్టణ పరిధిలో మంగళవారం డీసీసీబీ బ్యాంక్ ఎదురుగా జియో ఫైబర్ ఇంటర్నెట్ సెంటర్ ను యన్ ఎస్ పీ మీ సేవా వారి ఆధ్వర్యంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ నల్లపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జియో సేవలు గ్రామ గ్రామానికి విస్తరించబడుతున్నాయని వాటికి మన ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.650 టీవీ చానల్స్, 14 ఓటిపి సబ్స్క్రయిబ్ ఉచితం, ప్రస్తుతం ఎలాంటి పాత మోడల్ టీవీలోఅయినా సరే యూట్యూబ్ చూడొచ్చు అని, వాయిస్ కంట్రోల్ రిమోట్, హైస్పీడ్ ఇంటర్నెట్, ల్యాండ్ లైన్ ఫోన్ కనెక్షన్ ఉచితం, జియో ఫైబర్ ఒక కనెక్షన్ తోనే అనేక ప్రయోజనాలు ఉన్నాయని వీటన్నిటిని, కల్లూరు ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్నెట్ తో పాటు 650 టీ వీ చానల్స్ ఇవ్వనున్నట్లు ముఖ్యంగా అందరికీ అందుబాటు ధరల్లో పాకేజి ఉందని, ఇందులో ల్యాండ్ లైన్ కనెక్టివిటీ యాడ్ రైడ్ సెటప్ బాక్సఅన్ని కలిపి ఉచితంగా లబ్ధిదారులకు అందజేయ



పడుతుందని నిర్వాహకులు శిరీష, వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. నూతన కనెక్షన్ కావాలనుకునేవారు మై జియో యాప్నుండి కానీ యన్ ఎస్పీ మీ సేవా నల్లపురెడ్డి శిరీష వేణుగోపాల్ రెడ్డి ని సంప్రదించ వలసిందింగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం రైతు సమన్వయ సమితి కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు , జియో సెంట్రల్ డిప్యూటీ మేనేజర్ శ్రీపతి శ్రీనివాసరావు, శ్రీ హరి అసిస్టెంట్ మేనేజర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఎన్ఎస్ఎస్ ఆవిర్భావ సభ

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ నిర్వహించారు. సెప్టెంబర్ 24న జరగాల్సిన ఈ ఆవిర్భావ దినోత్సవ సభ 24న ఆదివారం కావడంతో 25 సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు, మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అనేది 1969 సెప్టెంబర్ 24న సెంట్రల్ గవర్నమెంట్ ఏర్పాటు ఆవిర్భవించడం జరిగినదని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతి గ్రామంలోకి వెళ్లి ఆ గ్రామ ప్రాంతంలోని ప్రజలను చైతన్యం చేస్తూ వాళ్ల సాధక బాధలు తెలుసుకొని ప్రజలతో మమేకమై శ్రమదానం చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడే విధంగా వారు కృషి



చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ బి రామయ్య, ఎం శ్రీనివాసరావు, నారాయణరావు, నరసింహారావు, మురళి, శ్రీధర్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు ఆర్థిక సాయం అందించిన కందాల దీప్తి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఇస్లావత్ తండా, మాహదాపురం, సుబ్లేడు, రేఖ తండా, హస్నాబాద్, గ్రామాలలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె కందాల దీప్తి పాల్గొన్నారు. మండపాల వద్దకు వెళ్లిన కందాల దీప్తికి గణేష్ విగ్రహం కమిటీలు ఘన స్వాగతం పలికారు. పూజ కార్యక్రమాల అనంతరం గణేష్ విగ్రహ కమిటీ వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కందాల దీప్తి మాట్లాడుతూ కులాల మతాల అతీతంగా సోదర భావంతో వినాయక ఉత్సవాలు నిర్వహించటం ఏకత్వానికి నిదర్శనం అన్నారు. అనంతరం విగ్రహాల కమిటీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాల్ నాయక్. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాషబొయిన వీరన్న. పైనంపల్లి సర్పంచ్ ధరావత్ శ్రీనివాస్ ఎంపీటీసీ దరావత్ శంకర్ నాయక్. బీరోలు సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి మేడిదపల్లి బండ్ల విజయ సురేష్ కీసర సంకీర్తన రెడ్డి వనవాసం వెంకట్ రెడ్డి. సంఘు బత్తుల మల్లారెడ్డి. వనవాసం నరసింహారెడ్డి. సుబ్లేడ్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపొంగు రామచంద్రు. బండారు ఉపేందర్. వష పొంగు వెంకన్న. వష పొంగు మల్లయ్య. బచ్చోడు బి ఆర్ఎస్



గ్రామ అధ్యక్షులు జక్కుల యాదగిరి కార్యదర్శి వల్లపు అంజయ్య అంగిరేకుల రమణ రామనబోయిన రామచంద్ర భయ్యా ఉప్పయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కేసీఆర్ కి ధన్యవాదాలు

... సత్తుపల్లి లో 125 మంది రైతులకు రుణమాఫీ
... సత్తుపల్లి సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 25 ( మనం న్యూస్) :** సత్తుపల్లి సహకార బ్యాంకు పరిధిలోని 125 మంది రైతులకు రూ:67,70,000 రైతు రుణమాఫీ అయినదని , 70 మంది రైతులకు రూ:35,40,000 తిరిగి రుణమాఫీ అయిన రైతుల ఖాతాలోకి పైకాన్ని జమ చేశామని ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ , సత్తుపల్లి సొసైటీ చైర్మన్ చల్లగుళ్ల కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి సొసైటీ 2012, 2022 లలో జిల్లాలోని ఉత్తమ సొసైటీగా ఎన్నిక కాబడిందని ఇందుకు సహకరించిన సత్తుపల్లి రైతులకు అభినందనలు తెలిపారు. ఈ విధంగా రాష్ట్రంలో ఉన్న రైతుల కష్టసుఖాలను తెలుసుకుంటూ రైతులకు వెన్ను దున్నుగా ఉంటున్న రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కి సొసైటీ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కర్నాటి వెంకటనారాయణ రెడ్డి, బొంతు శ్రీనివాసరావు, కోట



సత్యనారాయణ, చింతకుంట్ల వెంకటాచారి రైతులు పాల్గొన్నారు.

## ఖమ్మం 58 వ డివిజన్ లో మహా అన్నదానం





**ఖమ్మం, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** ఖమ్మం పట్టణంలోని రాపర్తి నగర్ 58 వ డివిజన్ పరిధిలోగల రమణ గుట్ట ప్రాంతంలో సోమవారం నాడు రమణగుట్ట రామాలయ సెంటర్లో మాతృశ్రీ గణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి 58 వ డివిజన్ కార్పొరేటర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీ శ్రీ వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడి యువకులు ఎంతో భక్తి శ్రద్ధలతో గత కొన్ని సంవత్సరాలుగా వినాయక పూజలు చేస్తూ ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారని మాతృశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సేవలను కొనియాడారు ఇలాంటి కార్యక్రమాల వల్ల యువతలో ఐక్యత పెంపొందించి శాంతిరసామరస్యాలతో అభివృద్ధి పథంలో నడుస్తారని ఆమె ఆకాంక్షించారు. యొక్క విగ్రహ ప్రతిష్టలు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన పెద్దలందరికీ మాతృశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని కొరివి నరేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి, కొరివి నరేందర్ (కన్న), ఇర్రి రవి, కుమార్, రమేష్, నరసింహ, రాజు, శ్రీను, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## జంపాల సైదులు ఆశయాలను కొనసాగిస్తాం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** ఉత్తమ



కమ్యూనిస్టు నేత జంపాల సైదులు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శీను తెలిపారు సోమవారం మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన జంపాల సైదులు సంస్మరణ సభలో మాట్లాడుతూ హైదర్ సాయి పేట గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ సభ్యుడు జంపాల సైదులు సంస్మరణ సభ సిపిఎం మండల కమిటీ సభ్యులు దాసరి మహేందర్ అధ్యక్షతన జరిగిన సభలోజరిగింది ఆయన మాట్లాడుతూ జంపాల సైదులు తన పుట్టిన దగ్గరనుంచి చనిపోయేంతవరకు ఎర్రజెండా బాటలో పయనించాడని ఉత్తమ కమ్యూనిస్టు కార్యకర్త లక్షణం జంపాల సైదులు లో ఉన్నాయని ఆయన లేని లోటు పార్టీకి తీరనిలోటని ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవటం లో కార్యకర్తలు అందరూ ఉండాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరావు నాగటి సురేష్ చింతూరు వెంకటాచారి భూక్య వెంకన్న పుసులూరి వీరభద్రం మందడి ఆనందరావు షేక్ పాషా దాసరి వీరభద్రం మట్ట కృష్ణారావు పాల్గొన్నారు

# విడుదల చేసిన బడ్జెట్ వంట కార్మికుల ఖాతాలో జమ చేయాలి

– కలెక్టర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా లో వంట కార్మికులు
– ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనంప్రతినిధి) :** వంట కార్మికుల సమ్మె ఆరవ రోజు మిడ్డే మిల్ వర్కర్స్ సమస్యలు పరిస్కారం కోసం చేస్తున్న సమ్మె భద్రాద్రి జిల్లా కేంద్రంలోని జరుగుతున్న వంట కార్మికుల సమ్మె సందర్భంగా కలెక్టరేట్ గ్రీవెన్స్ లో వ్యక్తిగతంగా వినతి పత్రాలు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ధర్నా లో మాట్లాడుతూ వంట కార్మికుల సమ్మె సందర్భంలో ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసినట్టు నెంబర్ విడుదల చేయడం జరిగినది కానీ హ్యాపీ బడ్జెట్ వంట కార్మికుల ఖాతాలలో జమ అయ్యేవరకు ఈ సమ్మె కొనసాగుతుంది అన్నారు అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు దసరా నుండి అల్పాహారం అందిస్తామని ప్రకటించడం జరిగినది అది వండాలి అంటే ఉదయం 7 గంటలకే పాఠశాలలు రావాల్సి ఉంటుంది అలాగే నాలుగు గంటల తర్వాతనే పాఠశాల నుండి బయటకు వెళ్లవలసి ఉంటుంది కనుక ప్రభుత్వం స్పందించి పూర్తి సమయం అంట కార్మికులుగా గుర్తించి వేతనం కూడా రూపాయలు తొమ్మిది వేలకు పెంచాలని డిమాండ్ చేయడం జరిగినది అలాగే వంట సరుకులు కోడిగుడ్లు గిన్నెలు వంటగ్యాసు తదితర సామాగ్రి మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని అలా వీలుగాని పక్షంలో ప్రతి విద్యార్థికి తరగతితో సంబంధం లేకుండా రూపాయలు 25 మెనూ ఛార్జ్ అందించాలని డిమాండ్ చేశారు ఇంకా 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న వంట కార్మికులను వారి శ్రమను గుర్తించి అక్రమ తొలగింపులను నిర్వహించాలని అలాగే పిఎఫ్ ఈఎస్ఐ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘీభావం తెలియజేసిన వారు ఎస్ఎస్ యుఐ, జిల్లా అధ్యక్షులు మామిడిచెట్టి కోటి,పాల్గొన్నవారు ఏఐటీయూసీ జిల్లా నాయకులు ధి పూర్ణ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దాసుల పుష్పవతి , కార్యదర్శి ట విజయ లక్ష్మి , రాధ , ప్రభావతి , మంగ , వెంకటమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఎమ్మెల్యే సండ్ర కి ఘన స్వాగతం

...10 గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం ...ఎమ్మెల్యే కి ఘన స్వాగతం



**సత్తుపల్లి సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** సత్తుపల్లి మండలంలోని రామానగరం, గంగారం, రామగోవిందపురం, పాకలగూడెం ,కిష్టాపురం, తుంబురు, సదాశివునిపేట, సిద్ధారం, గౌరిగూడెం, కొత్తూరు గ్రామాల్లో 12 కోట్ల 66 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు, పల్లె దవాఖానాలు ,గ్రామపంచాయతీ భవనాలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలను సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కి ప్రతి గ్రామంలో బ్రహ్మరథం పడుతూ డీజే ఆటపాటలు, కోలాటాల, బతుకమ్మలు, అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పట్టణ పల్లెల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు నిరంతరం రుణపడి ఉండాలని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి, జడ్పిటిసి సభ్యులు రామారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, పలు గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపిటీసీలు బీఆర్ఎస్ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ కార్యశీలి, నిస్వార్థ సేవకుడు

– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రంగా కిరణ్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనంప్రతినిధి):** కొత్తగూడెంలో సోమవారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీ రంగా కిరణ్ మాట్లాడుతూ, కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు, రెండవ కోవకు చెందిన వారు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని అన్నారు.1951లో రాజకీయ క్షేత్రం భారతీయ జనసంఘ్లో ప్రచారకులుగా చేరారు. ఆ పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా దేశ వ్యాప్తంగా పార్టీ విస్తరణలో క్రియాశీలక పాత్ర పోషించారు.పూర్వపు జనసంఘ్ సమస్తే ఇప్పటి బారతీయ జనతా పార్టీ అని ప్రస్తావించారు.ఈ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు పైడిపాటి రవీందర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, జిల్లా ఉపధ్యక్షుడు నాళ్ళ సోమిసుందర్, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి జల్లారాపు శ్రీనివాస్ రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కటికాల రంజిత్ కుమార్, తదతరులు పాల్గొన్నారు.

## అన్ని విధాలుగా రైతులకు అండగా ఉంటాం : కందాళ



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం తాళ్ళేసే తండా నందు పిఏసిఎస్ ఏదులాపురం కార్యాలయంలో 268 రైతులకు (1కోటి 5లక్షలు) వ్యవసాయ రుణాలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కురాకూల నాగభూషణం పాల్గొన్నారు.

**గణేష్ మండపాల్లో పూజలు**

ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు, నర్సింహపురం, పొన్నెకల్, మద్దులపల్లి, తెల్దార్ పల్లి, ఆటో నగర్ గ్రామాల్లో 42 గణేష్ మండపాలను ఎంఎల్ఏ సందర్శించి, స్వామి వారిని దర్శించుకున్నారు. గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఈపీఎఫ్ విడుదల చేయాలి

–మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనంప్రతినిధి) :** జిల్లాలోని మైనారిటీ గురుకులాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెందిన ఈపీఎఫ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం నాడు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావును కోరారు. గాడ్స్ మేనేజ్ మెంట్ సర్వీసెస్, ఎర్త్ సెక్యూరిటీ అండ్ కాంట్రాక్ట్ మ్యాన్ పవర్ సర్వీసెస్ కు చెందిన ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు 2016–19లో మైనారిటీ గురుకులాల్లో పని చేస్తున్న బోదన, బోదనేతర ఉద్యోగులకు చెందిన ఈపీఎప్ బకాయిలు సుమారు 40 లక్షలు వారి ఖాతాలో జమ చేయనందున ఈ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై గతంలో కేసులు నమోదు చేయటం జరిగిందని, అనంతరం ఈ ఏజెన్సీ వారు ఉద్యోగులకు చెల్లించాల్సిన ఈపీఎఫ్ నిధుల బకాయిలను మైనారిటీ గురుకులాల కార్యదర్శికి, జిల్లా మైనారిటీ సంక్షేమ ఆధికారికి అందజేయటం జరిగిందని కాని నేటి వరకు ఆ నిధులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందలేదని, కావున వెంటనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెందిన 40 లక్షలను విడుదల చేయాలని కోరుతూ మైనారిటీ గురుకుల కార్యదర్శికి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారికి వినతిపత్రాలు అందజేసినట్లు యాకూబ్ పాషా విలేకరులకు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ పోలెబోయిన శ్రీవాణి



**కరకగూడెం సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** సమత్ భట్టుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ఎస్సీ కాలనీ నందు నైనరపు పుల్లయ్య ఇంటి నుండి సూదుల బాబు ఇంటి వరకు గ్రామ పంచాయితీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మన పినపాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సమత్ భట్టుపల్లి సర్పంచ్ పోలెబోయిన శ్రీవాణి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ నిధులతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని ప్రజలకు ఇబ్బందులు కడగకుండా సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో.స్థానిక ఉపసర్పంచ్ ముడిగ సావిత్రి, స్థానిక వార్డ్ మెంబర్లు పోలెబోయిన వెంకటమ్మ, పోలెబోయిన చంద్రకళ, బుడుగుల మధు,నైనారపు కృష్ణా ,నైనారాపు శ్రీకాంత్,బొమ్మెర ముసలయ్య, దామర సత్యం, నైనారపు ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఎంఎల్ఏ ముఖాముఖి దిశ,నిర్దేశం చేసిన ఇంచార్జ్ పరమేశ్వర్ నాయక్,పొదెం వీరయ్య

**భద్రాచలం ,సెప్టెంబర్ 25( మనం న్యూస్):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలతో భద్రాచలం శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య , మహబూబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య నాయకులకు, కార్యకర్తలకు నిర్దేశం చేశారు. ఈ ముఖ్య సమావేశాన్ని ఉద్దేశిస్తూ అన్ని విభాగాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలతో పొదెం వీరయ్య, పరమేస్వర్ నాయక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6వ తేదీన హైదరాబాద్ తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారు ఇచ్చినటువంటి ఆరు హామీలుమహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం.రైతు భరోసా ద్వారా ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు 15000 రూపాయల ఆర్థిక సాయం. వ్యవసాయ కూలీలకు 12,000 సాయం.వరి పంటకు బోనస్ గా 500/-గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత కరెంటు. ఉద్యమకారులకు250 చ'గ ఇంటి స్థలం.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా. కుటుంబానికి ఇంటి స్థలం ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం.యువ వికాసం పథకం ద్వారా. విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్య భరోసా కార్డు.ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణం.చేయూత పథకం ద్వారా.4000 నెలవారి పింఛన్.10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా. ఐదు మండలాలలో పోలింగ్ బూత్ లకు భూత్ ఎజంట్లుగా ఏర్పడిన వారు,భూ ఏజెంట్లకు ఇన్చార్జిల్గా నియమింపబడ్డ వారు కాంగ్రెస్ పార్టీ ఈ ఆరు హామీల నియోజకవర్గంలోని ప్రతి గడపకు వెళ్లి పథకాల యొక్క గ్యారెంటీ కార్డులను వారికి ఇచ్చి,పథకాల గురించి వారికి వివరించి రాబోవు కాంగ్రెస్ గవర్నమెంట్ లో తప్పక విహార నిర్వహిస్తామని ఇచ్చి,శక్తివంచన లేకుండా కృషిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా పయనించాలని వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలోభద్రాచలం మండల కాంగ్రెస్




అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టి పిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎల్డిఎం కోఆర్డినేటర్ ,నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు,బలుసు నాగ సతీష్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఖాన్,కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్,కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,ఎన్ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాసమల రాము,దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాస్,చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పరీక్ష

**బూర్గపహాడ్ సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక, శ్రీరాంపురం, తాళ్లగొమ్మూరు గ్రామాల్లో వినాయకుని మండపాల దగ్గర 1వ తరగతి నుండి 10వ తరగతి చదివే పిల్లలకు పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో ''ఆధ్యాత్మిక పరీక్ష'' పురాణాలు రామాయణం, మహాభారతం, వినాయకుని గురించి కొన్ని ప్రశ్నల తో కూడిన పేపర్ తయారు చేసి పిల్లల కు పరీక్ష నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతి, పరీక్ష లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కూడ బహుమతులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ పిల్లల లోని పురాణాల మీద ఎంత ప్రతిభ ఉన్నది, లేకుంటే పురాణాల గురించి తెలుసుకుంటారు అనే దాని మీద ఈ కార్యక్రమం చేయడం జరిగింది అని, మన సంస్కృతి సాంప్రదాయాలు మరుగున పడకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది అని, పిల్లలకు పురాణాల గురించి అవగాహన కలిగించే బాధ్యత ప్రతి ఒక్క తల్లి దండ్రుల మీద ఉంది అని, అంతే కాకుండా మేము పెట్టిన పరీక్ష లో ముస్లిం, క్రిస్టియన్ పిల్లల కూడా పాల్గొని వాళ్ళ ప్రతిభ కనబరిచారు, అందరూ కూడా చక్కగా పరీక్ష రాసి తెలియని విషయాలను కూడా తెలుసుకున్నారు. భవిష్యత్తు లో ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేస్తామని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, బిజ్జం అశోక్ రెడ్డి, రాఘువ, అనిల్, విజయ్, యోగానంద రెడ్డి శ్రీరాంపురం, సారపాక, తాళ్లగొమ్మూరు గణేష్ కమిటీ సభ్యుల పాల్గొన్నారు.

# సమాచారం అందించండి బహుమతి పొందండి : ఎస్ఐ రతీష్

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** కొంతకాలంగా అజ్ఞాతంలో ఉంటున్న నక్సలైట్ నాయకులు ఇటీవల కాలంలో చర్ల, దుమ్ముగూడెం, తాడువాయి, కొరకగూడెం, గుండాల, బయ్యారం, మంగపేట పరిసర ప్రాంతాల్లోని అడవులలో సంచరిస్తున్నారని వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సు రతీష్ అన్నారు.ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా నక్సలైట్ల ఫోటోలు ఉన్న నక్సలైట్ వ్యవస్థను నిర్మూలిద్దాం, బంగారు భవితను నిర్మిద్దాం, అనే పోస్టర్లను మండల పరిధిలోని అన్ని గ్రామాలలో, బ్రిడ్జిల వద్ద అంటించడం జరిగిందన్నారు మండలంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించిన పోస్టర్లో ఉన్న వ్యక్తులు తారసపడిన వెంటనే పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారికి బహుమతి అందించడం జరుగుతుందని, వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్



శ్రీనివాస్ ఉపేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న జడ్పిటిసి శ్రీలత

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీలో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన వినాయకునికి జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సకల విఘ్నాలు తొలగించే అవిఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలి కోరుకున్నారు. గణపతి మండపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీ కృష్ణ,సారపాక టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు



ఆంజనేయులు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బెజ్జంకి కనకచారి,ధార నరసింహ రావు, పంగి సురేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేశుని మండపాల సందర్శన

**– గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కెవీ రంగా కిరణ్**
**– మండపాల నిర్వాహకులచే అన్నదానాలు**
**– శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో సోమవారం విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం (గణేష్ టెంపుల్) నందు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తగూడెం ఉత్సవ కమిటీ అధ్యక్షులు కే వీ రంగాకిరణ్ పలు మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం పట్టణంలో పలు గణేశ్ మండపాలను అయన కమిటీతో కలిసి సందర్శించారు. అనంతరం పాల్వంచ వికలాంగుల కాలనీ, పాత పాల్వంచ రామనాద తీర్థ కాలనీలలో గణేష్ మండపాలను సందర్శించిన ఈ సందర్భంగా రంగాకిరణ్ మాట్లాడుతూ, వినాయక చవితి, భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దారా రమేష్ ప్రధాన కార్యదర్శి, లక్ష్మణ్ ఉపాధ్యక్షులు, వందనపు శ్రీధర్ గౌరవ అధ్యక్షులు, జల్లరపు శ్రీనివాసరావు ఉప కోశాధికారి, సుజాత, విజయలక్ష్మి, చింతలచేరువు శ్రీనివాస్ పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, గడిదేసి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు, జ ల్లారాపు శ్రీనివాస రావు, రాపాక రమేష్, కటీకల రంజిత్, గాడదేసి రోహిత్,గడదేసి సాయి భారత్,గడ్డం అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**పదివేలు, 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత**

**భద్రాచలం, సెప్టెంబర్ 25( మనం న్యూస్):** ఇటీవల డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ పండగ నాగేంద్రబాబు ఈనెల 1న మృతి



చెందాడు.సోమవారం భద్రాద్రి టౌన్ జేఏసీ కొత్త మార్కెట్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు, భద్రాచలం పట్టణ ప్రముఖ డాక్టర్ కృష్ణ ప్రసాద్ (కె.పి) పదివేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం పప్పు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా నికి జీవన్ హాస్పటల్ అధినేత కృష్ణ ప్రసాద్ కే పి , భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు, డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మృతి చెందిన ఆటో డ్రైవర్ నాగేంద్ర బాబు భార్య గర్భిణీతో ఉండటంతో సోమవారం నుండి ప్రసవించే నాటికి వరకు తమ హాస్పటల్లోనే పూర్తి వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ రాత్రి ,పగలు తేడా లేకుండా కుటుంబాన్ని పోషించుకునేందుకు కష్టపడుతున్న క్రమంలో తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని అన్నారు .మృతుని కుటుంబానికి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి టౌన్ జేఏసీ కొత్త మార్కెట్ ఆటో యూనియన్ నాయకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

# మహబూబాబాద్

## సామాజిక మాధ్యమాలలో ఇష్టానుసారంగా పోస్టులు చేస్తే చట్టరీత్యా చర్యలు......

### జిల్లా ఎస్పీ చంద్ర మోహన్



**మహబూబాబాద్ సెప్టెంబర్ 25(మనం ప్రతినిధి):** సామాజిక మాధ్యమాలైన వాట్సాప్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ లలో ఇష్టానుసారంగా అసభ్యకర అభ్యంతరమైన పోస్టులు పెడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ చంద్రమోహన్ హెచ్చరించారు.సోమవారంనాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మాధ్యమాలను సక్రమంగా వాడుకోవాలని అలాకాకుండా ఒక వ్యక్తికి సామాజిక వర్గనికి పార్టీల స్వేచ్ఛ భద్రతకు గౌరవానికి భంగం కలిగేవిధంగా సోషల్ మీడియా వేదిక గా హై ప్రొఫైల్ విఐపి లను టార్గెట్ చేసి వాళ్ళను కించపరిచే విధంగా పోస్ట్ లు పెట్టిన, వ్యంగ్యంగా మిమిలు ,ఫోటో మార్ఫింగ్ లు వీడియోలు పెట్టినా కటినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎదుటి వారి ప్రతిష్టకు ఎవరు భంగం కలిగించరదని ఎస్పీ చంద్ర మోహన్ తెలిపారు. రెచ్చగొట్టే కోపొద్రేకంగ వుండే పోస్టులను ఎవరైనా పోస్టులు చేస్తే శాంతి భద్రలకు కూడా భంగం కలుగుతుందని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని గ్రూప్ అడ్మిన్ తక్షణమే అట్టి పోస్టులను గ్రూపు నందు తొలగించాలని లేనియెడల పోస్ట్ చేసిన వారిపై గ్రూప్ అడ్మిన్ లపై ఇండియన్ పీనల్ కోడ్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాజీ యాక్ట్ 2008 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ అన్నారు.

## అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు వస్తుంది..

### -బదిలీ పై వెళ్లిన ప్రదానోపాధ్యాయుడు శ్రీనివాస్ కు సన్మానం..

### -జెడ్పి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డ్,మల్లారెడ్డి



**దంతాలపల్లి సెప్టెంబర్25(మనం న్యూస్):** మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించి బదిలీపై పెద్దవంగరకు వ్వెళ్లిన ప్రదానోపాధ్యాయులు బుధారపు శ్రీనివాస్ కు జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ వొలాద్రి మల్లా రెడ్డి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యర్థులకు పాఠశాలకు రాష్ట జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకు రావడానికి కృషి చేసి,ఉత్తమ సేవలు శ్రీనివాస్ అందించారని అన్నారు,అంకిత భావం తో పనిచేసేవారికి ఎక్కడైనా మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా ఆయనను మెమెొంటం,శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి,ఉపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి యాకుబ్ హాలి,నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక సొసైటీకి ఝాన్సీ రెడ్డి కుర్చీల బహుకరణ



**తొర్రూరు సెప్టెంబర్ 25 (మనం న్యూస్):**తొర్రూరు పట్టణ కేంద్రంలోని వరసిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ సొసైటీ కి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి అనుమాండ్ల జాన్సీ రాజేందర్ రెడ్డి సుమారు రూ. 20 వేల విలువ గల 50 కుర్చీలను సోమవారం స్థానిక నాయకుల చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు బిక్షం గౌడ్, తూనం శ్రావణ్ కుమార్, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వరప్రసాద్,వినాయక సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ జోనల్ స్థాయిలో ఆశ్రమ విద్యార్థుల ప్రతిభ

**మహబూబాబాద్ సెప్టెంబర్ 25(మనం న్యూస్):-** 67వ స్కూల్ గేమ్స్ మహబూబాబాద్ జోనల్ స్థాయిలో గార్ల పట్టణంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు కోకో కబడ్డీ క్రీడలలో అత్యంత ప్రతిభ ప్రదర్శించి ప్రథమ ద్వితీయ స్థానాలలో నిల్చారని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరీ సోమవారంనాడు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.రెడ్యాలలో మహబూబాబాద్ జోనల్ స్థాయిలో జరిగిన అండర్-14, 17 కోకో విభాగాలలో విద్యార్థులు ప్రథమ స్థానం అండర్ -17 విభాగంలో కబడ్డీ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.అత్యంత ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైన 17 మంది విద్యార్థులతోపాటు కోకో కబడ్డీ క్రీడలలో ప్రథమ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్డులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు పిడిలు అభినందించారు.

# తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

### -ఇప్పటికే లక్షా 35 వేల ఉద్యోగాలు ఇచ్చింది
### -కొత్తగా మరో లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది
### -చిన్న ఉద్యోగాలని, చిన్నచూపు తగదు
### -భవిష్యత్తులో మంచి జీతభత్యాలు
### -గతంలో లాగే ఉద్యోగ, ఉపాధి కోసం యువత ఉచిత శిక్షణ
### -తొర్రూరు మెగా జాబ్ మేళాకు భారీ స్పందన
### -విజయవంతంగా జాబ్ మేళా...
### - విశేషంగా పాల్గొన్న ఉద్యోగార్థులు



**తొర్రూరు, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):**యువత ఆర్థికంగా ఎదగాలి. వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడాలి. వారు, వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో బతకాలి. కన్నతల్లి దండ్రులకు మంచి పేరు తేవాలి. అన్నదే నా సంకల్పం అందుకే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ శిక్షణ ఇవ్వడమే కాకుండా ఈ జాబ్ మేళాలు పెట్టి వారికి ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తున్నాను అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ను మంత్రి సోమవారం ప్రారంభించారు. డి.ఆర్.డి.ఎ, మహబూబాబాద్ జిల్లా మరియు ఎర్రబెల్లి ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో తొర్రూరులోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాలో మల్టీ నేషనల్ కంపెనీలు సహా మొత్తం 82 వివిధ కంపెనీలు పాల్గొనగా, దాదాపు 14వేల ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవకాశాలు ఉండగా, ఆయా ఉద్యోగాల కోసం వేలాదిగా ఉద్యోగార్థులు తరలివచ్చారు. నియోజకవర్గంలోని తొర్రూరు, పెద్ద వంగర, రాయపర్తి మండలాల ఉద్యోగార్థులకు మెగా జాబ్ మేళా నిర్వహించినప్పటి కి, ఆయా మండలాల నుంచేగాక, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వేలాదిగా యువతీ యువకులు తరలి వచ్చి, ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. వాళ్ళందరికీ ఆయా కంపెనీల ప్రతినిధులు ఓపికగా ఇంటర్వ్యూలు చేశారు. వారి అర్హతలు, ఇంటర్వ్యూలను ఎదుర్కొన్న తీరుతెన్నులు, అవకాశాలను బట్టి అనేక మందికి ఈ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పించనున్నారు. అనంతరం మంత్రి జాబ్ మేళా సందర్భంగా ఉద్యోగాలు ఇవ్వడం కోసం ఇంటర్వ్యూలు చేస్తున్న కౌంటర్ల వద్దకు వెళ్లి ఇంటర్వ్యూలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులతో మంత్రి కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్ లు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే లక్షా 35 వేల ఉద్యోగాలు ఇచ్చింది. కొత్తగా మరో లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది. నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయి. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలే రావు ప్రైవేటు రంగంలోనూ అద్భుత అవకాశాలు మెరుగుపడ్డాయి. ప్రభుత్వ రంగంలో ఉద్యోగులతోపాటు ప్రైవేట్ రంగ ఉద్యోగులు కూడా మంచి జీతాలు ఆర్జిస్తున్నారు. అలాంటి అవకాశాలను స్థానికంగా యువతకు అందించాలన్న లక్ష్యంతో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. కంపెనీలలో సెలెక్ట్ అయిన వారు సుమారు 12 వేల నుండి 40 వేల వరకు జీతభత్యాలు ఉంటాయి. ఉద్యోగాలలో చేరిన తరువాత పనితీరు అనుభవముతో భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మొత్తంలో జీత భత్యాలు సంపాదించుకోవచ్చు. మంచి అవకాశలు పొందవచ్చును.ఈ జాబ్ మేళా నిర్వహించుటకు ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జనగామ మరియు ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో అభినందనీయం పాలకుర్తిలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా ముగిసిందని హాజరైన వారిలో సగానికి మించిన మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని మంత్రి వివరించారు. అందులో భాగంగానే తొర్రూర్ లో కూడా పాలకుర్తి నియోజకవర్గం చెందిన తొర్రూరు పెద్దవంగర రాయపర్తి మండలాల నిరుద్యోగులకు ఈ మేళ ఎంతో ఉపయోగం అన్నారు. ఈ జాబ్ మేళాకు పాలకుర్తి నియోజకవర్గమే కాకుండా మహబూబాబాద్ డోర్నకల్ వంటి పక్క నియోజకవర్గాల




నిరుద్యోగులు కూడా హాజరయ్యారని మంత్రి తెలిపారు. చిన్న ఉద్యోగాలని, చిన్నచూపు తగదుచిన్న ఉద్యోగాలని చిన్న చూపు చూడకండి ఎంత దూరం ప్రయాణమైన ఒక అడుగుతోనే మొదలవుతుంది అలాగే చిన్న చిన్న స్థాయి ఉద్యోగాలతోనే ఉన్నత ఉద్యోగాల అవకాశాలు లభిస్తాయి చిన్న జీతాలు తీసుకున్నా అనేకమంది గొప్ప గొప్ప జీతాలు తీసుకుని అత్యున్నత స్థానాలకు ఎదిగిన వారు ఉన్నారు. ఇప్పుడు చిన్న ఉద్యోగాల్లో చేరితే, భవిష్యత్తులో మంచి జీతభత్యాలు లభిస్తాయన్నారు.గతంలో లాగే ఉద్యోగ, ఉపాధి కోసం యువత ఉచిత శిక్షణగతంలో లాగే పాలకుర్తి నియోజకవర్గంలో మళ్లీ ఉచిత ఉద్యోగ ఉపాధి శిక్షణ మెటీరియల్ పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా అనేక సేవలుఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి శిక్షణ ఉచితంగా మెటీరియల్ పంపిణీ, డ్రైవింగ్ లైసెన్స్ ల జారీ, ఉచిత కుట్టు శిక్షణ కుట్టు మిషన్ల పంపిణీ, ఉపాధి హామీ కూలీలకు కిట్ల పంపిణీ, ఇప్పుడు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.తొర్రూరు మెగా జాబ్ మేళాకు భారీ స్పందనతొర్రూర్ లో నిర్వహించిన జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది నియోజకవర్గం లోని వివిధ మండలాలు ప్రాంతాలనుంచే కాక చుట్టుముట్టు ప్రాంతాల నుంచి కూడా అనేకమంది నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. 82 కంపెనీల ప్రతినిధులు ఆయా ఉద్యోగాలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఉద్యోగార్థులు మంత్రి మమేకంఒక్కో కంపెనీ కౌంటర్ వద్దకు వెళ్ళి, ఉద్యోగాల ఎంపికను స్వయంగా పరిశీలించిన మంత్రి. ఉద్యోగార్థులతో ముచ్చటించి, వారి అర్హతలు, అవకాశాలపై చర్చించారు. ఈ జాబ్ మేళాలో పాల్గొన్న పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ ఇది అరుదైన అద్భుత అవకాశం నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఉద్యోగ అవకాశాలు పొందాలి తద్వారా వారి జీవితాలను వారు బాగు చేసుకోవాలి ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే అన్ని విధాలుగా ఆ కుటుంబాలు బాగుపడతాయి అందుకు మీరు కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్, అర్ డి ఓ, డిఆర్ డిఓ, ఇతర అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధులు, పార్టీ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎర్రబెల్లి ట్రస్టు బాధ్యులు,పాల్గొన్నారు.